24SP/37

తేది:

**గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్ ఇంటి నెం.11-4-660,**
**4వ అంతస్తు సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు -500004.**
**వారి దివ్యసముఖమునకు.**

వార్తా పత్రికలలో సదరన్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ వారిచే ప్రచురించబడిన సంవత్సరములకు ప్రతిపాదించిన టారిఫ్ ప్రతిపాదనలకు నాచే సమర్పించబడిన అభ్యంతరములు/ సలహాలు ఇందు వెంట పొందుపరచుచున్నాను.

వాది : శ్రీ మేదరమెట్ల హనుమంతరావు తండ్రి వెంకటేశ్వర్లు
పెదఅంబడిపూడి పోస్టు బల్లికురవ మండలము
ప్రకాశం జిల్లా

ప్రతివాది: చీఫ్ జనరల్ మేనేజరు (ఆపరేషన్) ఏ.పి.యస్.పి.డి.సి.ఎల్.,
శ్రీనివాసపురం, తిరుచానూరు రోడ్డు
తిరుపతి-517503.

వాది అయిన శ్రీ మేదరమెట్ల హనుమంతరావు అను నేను భారతీయ కిసాన్ సంఘ్ అను స్వచ్ఛంధ సంస్థకు ................................ ప్రజా సంక్షేమానికి, నిస్వార్థంగా పనిచేయుచున్నాను. నేను యిందు వెంట పొందుపరచిన విషయములు నాకు తెలిసినంతవరకు యదార్థమని నమ్మి ధృవీకరించుచున్నాను.

స్థలము: పెదఅంబడిపూడి

తేది: 18-12-2018

M. Hanumantha Rao
వాది

Andhra Pradesh Electricity Regulatory Commission
2989
19 DEC 2018
Hyderabad

గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమీషన్, ఇంటి
నెం.11-4-660, 4వ అంతస్తు సింగరేణి భవన్, రెడ్‌హిల్స్,
హైదరాబాదు -500004 వారి దివ్యసముఖమునకు.

వార్తాపత్రికలలోని బహిరంగ ప్రకటనకు
శ్రీ [illegible] అను నేను సమర్పించు అభ్యంతరములు/సలహాలు

1) **ఎల్.టి. 5ఎ, 5బి క్యాటగిరిలోని బోరు బావి వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు ఎల్.టి. మరియు హెచ్.టి. క్యాటగిరిలో గల ఎత్తిపోతల పథకములోని రైతువలె బోరుబావి రైతులకు ఎటువంటి ఆంక్షలు లేకుండా రోజుకు 7 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేయుట గురించి.**

ఎల్.టి. మరియు హెచ్.టి. క్యాటగిరిలోని ఎత్తిపోతల పథకముల రైతులకు భూమి పరిమితి లేదు. సర్వీసుల పరిమితి లేదు. ఆదాయపు పన్ను మదింపు దారులు అను ఆంక్షలు లేవు. కావున ఎల్.టి. 5ఎ, 5బి క్యాటగిరిలోని బోరు బావి రైతులకు ఎత్తిపోతల పథకములోని రైతులవలె రోజుకు 9 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేయవలయును. ఆంక్షలు విద్యుత్ చట్టము 2003లోని section 45 (4) కు వ్యతిరేకము. section 45(4) ప్రకారము distribution license shall not show undue preference to any person or class of persons or discrimenation against any person or class of persons it would leads to undue practices. ఇటీవల తెలంగాణ ప్రభుత్వము ఎటువంటి ఆంక్షలు లేకుండా రోజుకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేయుచున్నది. క్యాటగిరి ఎల్.టి. 5సిలోని వినియోగదారులకు ఎటువంటి ఆంక్షలు లేకుండా ఉచిత విద్యుత్ సరఫరాచేయుచున్నారు. కావున డిస్కంలు క్యాటగిరి-5ఎ, 5బి వినియోగదారులకు ఆంక్షలు లేకుండా ఉచిత విద్యుత్ సరఫరా చేయవలసినదిగా కోరుచున్నాము.

2) **వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు రోజుకు 9 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేయుట గురించి.**

మన రాష్ట్రంలో 18-19 సంవత్సరమునకు మిగులు విద్యుత్ ఉన్నది. కావున రైతులకు రోజుకు 9 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేయవలసినదిగా కోరుచున్నాము. తెలంగాణ ప్రభుత్వము వ్యవసాయమునకు రోజుకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేయుచున్నది. మనరెండు డిస్కంలు కూడా రోజుకు 9 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేయవలసినదిగా కోరుచున్నాము.

3) **వ్యవసాయ సర్వీసులకు ప్రస్తుతము ఉన్న కోటా పద్ధతిని రద్దు చేయుట గురించి.**

మన రాష్ట్రములో మిగులు విద్యుత్ ఉన్నది కనుక వ్యవసాయ సర్వీసులకు దరఖాస్తు పెట్టిన వెంటనే విద్యుత్ సర్వీసులను విడుదల చేసి విద్యుత్ సరఫరా చేయవలయును. వ్యవసాయ సర్వీసులకు ఇప్పుడు ఉన్న కోటా పద్ధతిని రద్దు చేయవలయును. దరఖాస్తు పెట్టిన అన్ని వ్యవసాయ సర్వీసులకు వెంటనే విద్యుత్ సరఫరా చేయవలయును. కోటా పద్ధతి విద్యుత్ చట్టము 2003లోని section 43 (1) కి వ్యతిరేకము. విద్యుత్ సరఫరా కావలని కోరిన వినియోగదారునికి దరఖాస్తు చేసిన నెల రోజుల లోపల విద్యుత్ సరఫరా చేయవలయును.అది డిస్కంల విధి. కోటా పద్ధతి వలన. It would leads to undue practices. కావున వ్యవసాయ సర్వీసులకు దరఖాస్తు పెట్టిన వెంటనే విద్యుత్ సరఫరా చేయవలయును.

4. ఎల్.టి.-4లోని ఎత్తిపోతల పథకములకు హెచ్.పి.1కి సంవత్సరమునకు 1200 యూనిట్లు ఉచితముగా సరఫరా చేసి తరువాత వాడిన విద్యుత్‌కు యూనిట్ 1కి 3.75 పైసలు నిర్ణయించవలెను అని కోరుచున్నాము. ప్రభుత్వము హెచ్.టి.-4లోని ఎత్తిపోతల పథకములకు 2019-20 సం॥నకు డిస్కంలకు సుమారు 2400 కోట్లు చెల్లించుచున్నది. వారికి రోజుకు 16 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేయుచున్నారు.

(.....2)

5. వ్యవసాయమునకు రైతులు తమ పంటలను రక్షించుటకొనుట కొరకు తాత్కాలికముగా విద్యుత్ సర్వీసులు తీసికొనునప్పుడు విద్యుత్ చార్జీ యూనిట్ 1కి హెచ్.టి.-4 క్యాటగిరి ధరను వసూలు చేయవలయును.

6. **బెల్లం తయారి కొరకు చెఱకును గానుగ ఆడు యంత్రములకు ఉచిత విద్యుత్ సరఫరా చేయవలయును** లేకుంటే it would leads to undue practices వారు డి.ఇ. గారి అనుమతితో వ్యవసాయ ఫీడర్ నుండి విద్యుత్ వాడుదురు. బెల్లం తయారి చెరుకు వ్యవసాయములో ఒక భాగము అంతేకాని పరిశ్రమ కాదు. కావున చెరుకు గానుగ ఆడు యంత్రములకు ఉచిత విద్యుత్ సరఫరా చేయవలయును.

7. **గ్రామములో పారిశ్రామిక అభివృద్ధి చెందాలంటే గ్రామములకు మూడు ఫేసులు విద్యుత్ 24 గంటలు సరఫరా చేయవలయును.**

ప్రస్తుతము 7 గంటలు మాత్రమే సరఫరా చేయుదురు. దాని వలన రైస్‌మిల్లులు కూడా పెట్టుటకు ఎవ్వరు ముందుకు రావటము లేదు. at present Ricemills are running with 30% PLF.

8. 19.20 టారిఫ్ ఆర్డర్‌లో 18-19లో ఏ.పి.ఇ.ఆర్.సి. ఆమోదించిన విద్యుత్ అమ్మకము పరిమాణములు. అమ్మిన విద్యుత్ పరిమాణములు యొక్క ఖచ్చిత లెక్క క్యాటగిరి మరియు సబ్ క్యాటగిరి వారిగా ఒక పట్టిన రూపములో పొందుపరచవలసినదిగా కోరుచున్నాము.

9. 19-20 టారిఫ్ ఆర్డర్‌లో ఆమోదించబడిన విద్యుత్ అమ్మక పరిమాణములు సబ్ క్యాటగిరి వారిగా ఒక పట్టికలో పొందుపరచవలెను.

10. 18-19 సంవత్సరమునకు ఏ.పి.ఇ.ఆర్.సి. వారు ఆమోదించిన క్యాటగిరి-5 ఏ, బి యొక్క అమ్మక పరిమాణములు హేతుబద్ధముగా లేదు. ఊహజనితముగా ఉన్నవి. 17-18, 18-19 రెండు సంవత్సరములలో అమ్మక వరిమాణములు ఒకటే, 17-18లో అదనముగా 50000 వ్యవసాయ సర్వీసులు కొత్తగా విడుదల చేసినారు. దాని వలన అదనముగా పెరిగే వ్యవసాయ వినియోగము 300ఎమ్.యు. లెక్కలోకి తీసుకొనలేదు. 10832+300 = 11132 ఎమ్.యు.గా అమ్మక పరిమాణములు ఉండవలెను. కావున 19-20 లో మీరు ఆమోదించు అమ్మక పరిమాణములు హేతుబద్ధముగా వుండవలెనని కోరుతున్నాము.

11. పవర్ టెక్ నుండి విద్యుత్ కొనుగోలు ఎందువలన ఆపు చేసినారు. దాని నుండి 247 ఎమ్.యు. విద్యుత్ కొనుగోలు ఆపు చేసిన దాని వలన డిస్కంలు 45 కోట్లు స్థిరచార్జీలు చెల్లించవలసి వచ్చుచున్నది. ఇది డిస్కంలకు నష్టము.

గౌరవ కమీషన్ జరుపు బహిరంగ విచారణలో నా అభ్యంతరములు/సలహాలు నేరుగా భారతీయ కిసాన్ సంఘము తరపున హాజరయి వ్యక్తిగతముగా విన్నవించదలచుకొన్నాను. కావున నాకు అవకాశము కల్పించవలసినదిగా కోరుచున్నాను.

స్థలము:

తేది :

వాది: M. Hanumantha Rao